నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం20, జూన్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం




## అతి కొద్ది రోజుల్లోనే

# జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు

- హెల్త్ కార్డులతో సహ డిమాండ్లన్నీ పరిష్కరిస్తాం
- టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి
- మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి











**ఖమ్మం, (సూర్య బ్యూరో):** జర్నలిస్టులకు కొద్దిరోజుల్లోనే ఇళ్లస్థలాలు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఖమ్మంలోని ఉషాహరి కన్వెన్షన్‌లోని అమర్‌నాధ్ ప్రాంగణంలో జరుగుతున్న టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర మూడో మహాసభలను మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు తాను ఈ సభలకు వచ్చే ముందే ముఖ్యమంత్రితో చర్చించి వచ్చానన్నారు. గత పదేళ్లుగా జర్నలిస్టులు భావ ప్రకటన చేయడానికి కూడా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసునని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం జర్నలిస్టుల డిమాండ్లను నూరుశాతం పరిష్కారం చేస్తుందని స్పష్టం చేశారు. 2వ పేజీలో...

## నూతనంగా భాద్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ముజమిన్ ఖాన్‌కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముజమిన్ ఖాన్ ను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ,మోదుగు వేలాద్రి ఆద్వర్యంలో సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు ఉషశ్రీ పి.సుధారాణి ట్రెజరర్ శేష ప్రసాద్ , జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే నయీం పాషా వల్లజి శ్రీనివాసరావు . ఎం.విజయ కుమారి డి.పి. గణేష్ జే.వి.రామకృష్ణ జే.వెంకన్న ఎన్.వి.కృష్ణారావు,టి.ఎస్.జే. ఎల్ .ప్రసన్నకుమార్ విజయకుమార్ బి. శారద శంకర్ సాధిక్ ఆలీ నరేష్, డాక్టర్ నాగేశ్వర రావు,ఏ.వి.ఎన్.రాజ,కే. ఏ.డి.సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరుకు మూడేళ్లలోపే...!

# ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం..

- త్వరలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డు, పెన్షన్..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి...

2లో...



## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



2లో...

# అతి కొద్ది రోజుల్లోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు







మొదటి పేజీ తరువాయి

ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి కొన్ని చోట్ల మంజూరైనప్పటికీ కోర్టులో వివాదం ఉందని, వాటి ద్వారా క్లియరెన్స్ వచ్చినప్పటికీ గత ప్రభుత్వం స్థలాలు ఇవ్వలేదని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీడియా అకాడమీ ఛైర్మన్‌గా ఐజెయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిని నియమించామన్నారు. ఆయన జర్నలిస్టుల సమస్యలపై సమగ్రంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారని అన్నారు. వారితో చర్చించి జర్నలిస్టుల ఇళ్లస్థలాలు ఇచ్చే విషయంలో ఒక సమగ్రమైన పాలసీని తీసుకొస్తున్నామని అన్నారు. ముందుగా ఖమ్మం నగరంలో ఇదివరకే జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపునకు ఒక జిఓ ఇచ్చారని, ఆ జీఓ అమలుకు ఇంకొంత పని ఉన్నప్పటికీ దానిని పరిష్కరించి కొద్దిరోజుల్లోనే ఇళ్లస్థలాలు ఇస్తామని అన్నారు. ముందుగా ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తామన్నారు. జిఓ ప్రకారం స్థలం కొంత తక్కువగా ఉన్నందున వేరే చోట ఆ స్థలాన్ని కేటాయించే విషయంలో జిల్లా కలెక్టర్‌తో తాను మాట్లాడి సాధ్యమైనంత త్వరగా స్థలాలు కేటాయించాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అక్రిడేషన్, హెల్త్ కార్డులు వంటి జర్నలిస్టుల డిమాండ్లు సమంజసమైనవని, గొంతెమ్మ కోర్కెలు కావని ఆయన అన్నారు. అక్రిడేషన్ల రెన్యువల్ మరో మూడు నెలల వరకు చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

### జర్నలిస్టులు వృత్తినైపుణ్యం పెంచుకోవాలి : కె.శ్రీనివాసరెడ్డి

వర్కింగ్ జర్నలిస్టులు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సమాజంలో ఆ వృత్తి పట్ల గౌరవాన్ని పెంచుకునే బాధ్యత కూడా వర్కింగ్ జర్నలిస్టులపైనే ఉందని ఆయన అన్నారు. మహాసభల్లో ఆయన ప్రసంగిస్తూ గత పదేళ్ల నుండి ఒక సమాచార శాఖా మంత్రి జర్నలిస్టుల వేదికపై కూర్చొవడం ఇదే తొలిసారి అని అన్నారు. గత పదేళ్లుగా జర్నలిస్టులు తమ సమస్యలను చెప్పుకునేందుకు నాటి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేదని, ఇక సమాచార శాఖ అంతర్ధానం అయిపోయిందని ఆయన అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలనే ఒక మంచి ఉద్దేశమున్న వ్యక్తి సమాచార శాఖా మంత్రి కావడం సంతోషకరమన్నారు. దేశంలో మోడల్ ప్రెస్‌క్లబ్ అనే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నారని అన్నారు. ఆ బిల్లును న్యాయకోవిదులు, ఐఏఎస్ అధికారులు కలిసి రూపొందించారని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అదే తరహ బిల్లును తెలంగాణ రాష్ట్రంలో అమలులోకి తేవాలని సూచించారు. గత ప్రభుత్వం అకాడమీకి వంద కోట్లు కేటాయించినట్లు తాను ఓ పత్రికల్లో చదివానని, తాను ఛైర్మన్‌గా వచ్చిన తర్వాత అది నిజం కాదని తేలిందని, ఇలాంటి అవాస్తవపు ప్రకటనలు మానుకోవాలని హితవుపలికారు. జర్నలిస్టు ఉద్యమం రెండు తెలుగు రాష్ట్రాల్లో బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 20 ఏళ్ల తర్వాత తనను మళ్లీ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఈ సభలో ఐజెయు మాజీ అధ్యక్షులు ఎస్ఎన్ సిన్హా మాట్లాడుతూ జర్నలిజం ప్రస్తుతం ప్రమాదంలో ఉందని, నిత్యం దాడులతో కాలం గడుస్తోందన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు జర్నలిస్టు వ్యవస్థ స్వేచ్ఛగా సాగాలన్నారు. ఇంకా ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ అధ్యక్షోపన్యాసం చేశారు. మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నర్సయ్య, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, ఐజెయూ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ తదితరులు ప్రసంగించారు. ఈ సభలో ఐజెయూ సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్మూ, రాష్ట్ర గిడ్డంగుల నిర్వహణా సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ఐజెయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎంఏ మాజిద్, ఐజెయూ కార్యదర్శులు వై.నరేందర్ రెడ్డి, డి.సోమసుందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, ఆలపాటి సురేష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### సౌహార్ధ ప్రతినిధులుగా....

రాష్ట్ర మహాసభలకు సౌహార్ద్ర ప్రతినిధులుగా వివిధ రాష్ట్రాల నుండి ఐజెయు నాయకులు మాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు డిఎస్ఆర్ సుభాష్, పాండిచ్చేరి రాష్ట్ర అధ్యక్షులు మత్తి మహారాజా, ఛత్తీసఘడ్ రాష్ట్ర అధ్యక్షులు పిసి రాత్, కర్నాటక రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, మహారాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గుండారి, ప్రమోద్ కారత్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్‌బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్, రాష్ట్ర ఫొటో జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి హరి హోజరై ప్రసంగించారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించి జనరల్, శస్త్ర చికిత్స విభాగాలు, ప్రసూతి వార్డులలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను స్వయంగా రోగుల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాతాశిశు కేంద్రంలోని కుటుంబ నియంత్రణ, ఎఎన్సి ఓపి, స్కానింగ్ గదులను పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది వస్తున్నది, ఏ ఏ సేవలు అందిస్తుంది అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డుల్లో బాలింతలను వైద్య సేవల గురించి, భోజనం గురించి, సిబ్బంది పట్టింపు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో ఆసుపత్రిలో సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగుల సహాయకులు సేవలు చాలా బాగున్నట్లు, వైద్యం మంచిగా అందుతున్నట్లు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల ను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరును అడిగి తెలుసుకున్నారు. కొత్తగా నమోదులు ఎన్ని అయినవి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షకులు డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. అమర్ సింగ్, డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# పాలేరుకు మూడేళ్లలోపే...! ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం..

**త్వరలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డు, పెన్షన్..**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి...**




కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...పాలేరు నియోజకవర్గంలోని ఇళ్లులేని పేదలందరికీ మూడేళ్లలోపే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలం జీళ్లచెర్వు, కేశవాపురం, ధర్మతండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్యా తండా, లాల్ సింగ్ తండా, గెగోళ్ళపల్లి, చౌటపల్లి, బోడియా తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపించారని వారి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. అతి కొద్దిరోజుల్లోనే అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లను అందిస్తామని తెలిపారు. వచ్చేనెల నుంచి రైతు రుణమాఫీని అమలు జరుగుతుందని పేర్కొన్నారు. పేదోళ్ల ప్రభుత్వంలో పేదవారి కోరికలు అన్ని తీరుతాయన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజిలను మొదటి ఏడాదిలోనే పూర్తి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ప్రతీ ఒక్కరి సమస్యను తీరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటితో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండలంలోని పలువురు కల్యాణలక్ష్మి లబ్దిదారులకు పాలేరు గ్రామంలో చెక్కులను అందించారు.

# దారి కాచి వ్యక్తిపై దాడి..

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-** వ్యవసాయ పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో మసక చీకటి పడిన తరువాత విచక్షణ కోల్పోయి ఒంటరిగా ఉన్న వ్యక్తిపై దాడి చేసి పారిపోయారు దుండగులు. మండల పరిధిలోని అనంతసాగర్ చెరువు సమీపంలో మంగళవారం రాత్రి అనంతసాగర్ గ్రామానికి చెందిన వడ్లమూడి సత్యనారాయణ పై కొందరు వ్యక్తులు సామూహిక దాడి పాల్పడినట్లు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పొలం వద్ద నుంచి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో కొందరు వ్యక్తులు సామూహికంగా దాడి చేసి చేతులు, కాళ్లు కట్టేసినట్లు బాధితులు వాపోయాడు. చేతులు కట్టేసి బలవంతంగా  సుమారు 20 పేపర్లపై తన వేలిముద్రలు తీసుకున్నట్లు సత్యనారాయణ పేర్కొన్నాడు. రఘునాథపాలెం మండలం లోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తులతో ఆస్తి తగాదా ఉన్నట్లు... వారే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలాన్ని వైరా సీఐ సాగర్ సందర్శించారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సొసైటీ చైర్మన్ సైదారెడ్డి అరెస్ట్ రిమాండ్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కోటి సైదారెడ్డి ని స్థానిక పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన నేలకొండపల్లి సోసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ,ప్రస్తుత గ్రామదీపిక కొమ్మినేని పుష్పావతి ని 2022, ఏప్రిల్.6 వ తేదిన ఓ స్థలం వివాదంలో ఆమె పై దాడి చేసి,గాయపరిచటంతో పాటు ఇబ్బంది పెట్టారు. ఆమె ఫిర్యాదు మేరకు బుధవారం నేలకొండపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తోట నాగరాజు తెలిపారు.

# మండలంలో 50 వేల మొక్కలు నాటాలి

**మిషన్ భగీరథ సర్వే శర వేగంగా పూర్తి చేయాలి**

**అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో నిర్లక్ష్యం చేయవద్దు**

**ఎంపీడీఓ.యం.యర్రయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని ఈ సీజన్ లో 50 వేల మొక్కలను నాటాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాలు పడగానే ప్రతీ పంచాయతీ కి ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని అన్నారు. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని సూచించారు.మొక్కల సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మండలం లో మిషన్ భగీరథ సర్వే ను శర వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం కు నివేదిక ను అందించేందుకు సర్వే త్వరగా చేయాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు.పనులలో నిర్లక్ష్యంలో సహించేది లేదని అన్నారు.వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,పారిశుద్ధం పనులు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,ఈజీఎస్ ఏపీవో.సునీత,ఈసీ శేషగిరిరావు,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో సమానత్వం సాధ్యం : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** విద్యతోనే సమాజంలో సమానత్వం సాధ్యమని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యకు తొలి ప్రాధాన్యతనిస్తామని అన్నారు. విద్యాశాఖలో ప్రాధాన్యత ఇవ్వవలసిన అంశాలపై ఆయన మార్గదర్శనం చేశారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం పాఠశాలలో అవసరమైన భౌతిక వనరులు, మౌళిక సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. సకాలంలో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం వంటివి అందిస్తున్నామన్నారు. విద్యార్థుల నమోదు శాతం, నిలకడ మరింత పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండేలా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఒక్కరోజు ఒక విద్యార్థి పాఠశాలకు గైర్హాజరైతే దానికి కారణం తెలుసుకొని ఒక రిజిస్టర్లో నమోదు చేయాలని, తరచుగా విద్యార్థులు గైర్హాజరైతే సంబంధిత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు ఆ విద్యార్థుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, విద్యార్థి గైర్హాజరును తగ్గించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల హాజరు ఎంత ముఖ్యమో, ఉపాధ్యాయుల హాజరు కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ తమ విధి నిర్వహణను చేయాలని ఆయన అన్నారు. ఇకనుంచి ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును జిల్లా స్థాయి వరకు మానిటర్ చేయాలనికలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల నమోదు, నిలకడను పెంచడానికి పిటిఎం సమావేశాలు ఉపయోగపడతాయని తెలిపారు. అందువల్ల పిటిఎం కు పూర్తిస్థాయి ప్రాధాన్యత నివ్వాలని కోరారు. పిటిఎం (పేరెంట్, టీచర్స్ మీటింగ్) లో చేపట్టవలసిన అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కూడా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఒక వారం రోజుల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలని, తదనంతరం క్లస్టర్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి, విద్యార్థుల నమోదు నిలకడ, బేస్ లైన్ టెస్ట్ ఫలితాలు ఇతర అంశాలపై చర్చించాలని తెలిపారు. అనంతరం మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయుల సమావేశాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. సోమశేఖర్ శర్మ, సీఎంఓ వై. రాజశేఖర్, ఏఎంఓ కె. రవికుమార్, కోఆర్డినేటర్లు రామకృష్ణ, భూలక్ష్మి , భాను ప్రకాష్, పాపారావు, డిఎస్ఓ జగదీష్, ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా  రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు వేడుకలు

**ఎర్రుపాలెం, సూర్య మెజర్ న్యూస్:-** రాహుల్ గాంధీ 54వ పుట్టిన రోజు వేడుకలను  బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో  మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి,మండల కాంగ్రెస్ కమిటీతో కలిసి  ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నీత్యం ప్రజల మధ్యలో ప్రజా సమస్యల పై పోరాడే  వ్యక్తి అని అన్నారు.  సామర్థ్యం గల నాయకత్వం కలిగిన వ్యక్తి భారతదేశంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు అన్నారు.  దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం నుంచి వచ్చిన గొప్ప నేత  రాహుల్ గాంధీ అని అన్నారు. పుట్టినరోజు సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ రాహుల్ గాంధీ , మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయు రారోగ్యాలతో సంతోషంగా ఉండాలని రాబోయే రోజుల్లో  కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులుబండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, మండలం మీడియా ఇన్చార్జ మండలమల్లెల లక్ష్మణరావు, సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఇస్మాయిల్,



మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, క్లస్టర్ ఇంచార్జిలు కంచర్ల వెంకట నరసయ్య, గుడేటి బాబురావు,శీలం వెంకటరామిరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి,కడియం శ్రీనివాసరావు, పిల్లి బోస్, మండల నాయకులు పసుపులేటి వెంకట్ నారాయణ మొగిలి అప్పారావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి,నంద్రు జనార్ధన్ దేవరకొండ వెంకటరత్నం, సూరం శెట్టి రాజేష్, బండ్ల ఆత్మప్రసాద్, వెన్నపూస కృష్ణారెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, యాన్నం వెంకటేశ్వర రెడ్డి, పర్వత రెడ్డి, నాగిరెడ్డి శ్రీను సగ్గుర్తి వెంకటనారాయణ, తక్కెళ్లపాటి వెంకటేశ్వర్లు, దేవరకొండ ఏడుకొండలు, బొబిళ్ళ పాటి బాబురావు, మిరియాల నాగబాబు, వెంకటరెడ్డి, రామిరెడ్డి, ప్రపుల్ కుమార్, గట్టిగుండె వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ రెడ్డి అభినందన తెలిపిన కూసుమంచి మండల నాయకులు

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్ :** తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి  అమెరికా పర్యటన ముగించుకొని తిరిగి ఖమ్మం చేరుకున్న దయాకర్ రెడ్డి బుధవారం ఖమ్మం లో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలియ జెశారు . ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ మాజీ ఎంపీపీ జూకురి గోపాలరావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురామ్ పెరిక సింగారం ఎంపీటీసీ మోదుగు వీరభద్రం కందునూరి లక్ష్మీనారాయణ వెంకట్ రెడ్డి ఈర్ల వీరబాబు తదితరు కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.



# ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

## -హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్. బొడ్డపాటి దాస్






**సూర్య వైరా టౌన్ :-**
స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఆదూరి మణి అధ్యక్షతన మానవ హక్కుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భ ంగా హాజరైన మహిళా సమైక్య లను ఉద్దేశించి ఫౌండేషన్ అధ్యక్షులు దాస్ మాట్లాడుతూ ప్రతి మనిషి రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులపై అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. వినియోగ దారుల హక్కుల చట్టం,మహిళా చట్టం, ఫోక్స్ చట్టం,ఆన్లైన్ మోసాలు మొదలగు వాటిపై అవగాహన కలిగి ఉండాలని, ఏ చట్టం ఏమి చెబుతుందో తెలియజేసారు. అనంతరం బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ బాల్య వివా హాలను అరికట్టాలని, విద్య హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మైనర్ బాలికలపై జరుగుచున్న అఘాత్యాలను ఎదుర్కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపియం.కె శ్యామ్ కుమార్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేంద్ర నాథ్,రాష్ట్ర అధ్యక్షురాలు ఎనుముల రుక్మి,ఇంచార్జ్ తెళ్ళూరి చిన్న ఏసు,వైరా మండల అధ్యక్షురాలు కరిశ రమణ,తల్లాడ మండల అధ్యక్షురాలు గంజాయి కుమారి, కల్లూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కువ్వారపు విజయరావు, ఉపాధ్యక్షులు చిల్లిముంతల వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.ఆదూరి ఆనందం, మణి దంపతులను సన్మానించిన ఎపియం. శ్యామ్ కుమార్.ఈ సందర్బంగా జరిగిన సదస్సు లో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్,బహుజన అభ్యుదయ సేవా సమితి ద్వారా మండలం కేంద్రంలో, మండల పరిసర గ్రామాలలో ఆదూరి దంపతులు చేస్తున్నఅనేక సామాజిక కార్యక్రమాలను అభినందిస్తూ ఎపిఎం. శ్యామ్ కుమార్ ఫౌండేషన్ చైర్మన్. డా.బొడ్డపాటి దాస్, సిబ్బంది కలిసి ఆదూరి దంపతులను శాలువాతో సత్కరించారు.

# దయాకర్ రెడ్డి అభినందన తెలిపిన కూసుమంచి మండల నాయకులు ...



**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్....**
తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకొని తిరిగి ఖమ్మం చేరుకున్న దయాకర్ రెడ్డి బుధవారం ఖమ్మం లో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలియ జెశారు . ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ మాజీ ఎంపీపీ జూకురి గోపాలరావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురామ్ పెరిక సింగారం ఎంపీటీసీ మోదుగు వీరభద్రం కందునూరి లక్ష్మీనారాయణ వెంకట్ రెడ్డి ఈర్ల వీరబాబు తదితరు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు వేడుకలు



**ఎర్రుపాలెం, సూర్య మెజర్ న్యూస్:-**
రాహుల్ గాంధీ 54వ పుట్టిన రోజు వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి,మండల కాంగ్రెస్ కమిటీతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నీత్యం ప్రజల మధ్యలో ప్రజా సమస్యల పై పోరాడే వ్యక్తి అని అన్నారు. సామర్థ్యం గల నాయకత్వం కలిగిన వ్యక్తి భారతదేశంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం నుంచి వచ్చిన గొప్ప నేత రాహుల్ గాంధీ అని అన్నారు. పుట్టినరోజు సందర్భంగా వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలుపుకుంటూ రాహుల్ గాంధీ , మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయు రారోగ్యాలతో సంతోషంగా ఉండాలని రాబోయే రోజుల్లో కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బండారు నరసిం హారావు, శీలం శ్రీనివాసరెడ్డి, మండలం మీడియా ఇన్చార్జ్ మండలమల్లెల లక్ష్మణరావు, సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఇస్మాయిల్, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, క్లస్టర్ ఇంచార్జిలు కంచర్ల వెంకట నరసయ్య, గుడేటి బాబురావు,శీలం వెంకటరామిరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి,కడియం శ్రీనివాసరావు, పిల్లి బోస్, మండల నాయకులు పసుపులేటి వెంకట్ నారాయణ మొగిలి అప్పారావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి,నంద్రు జనార్ధన్ దేవరకొండ వెంకటరత్నం, సూరం శెట్టి రాజేష్, బండ్ల ఆత్మప్రసాద్, వెన్నపూస కృష్ణారెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, యాన్నం వెంకటేశ్వర రెడ్డి, పర్వత రెడ్డి, నాగిరెడ్డి శ్రీను సగ్గుర్తి వెంకటనారాయణ, తక్కెళ్లపాటి వెంకటేశ్వర్లు, దేవరకొండ ఏడుకొండలు, బొబ్బిళ్ళ పాటి బాబురావు, మిరియాల నాగబాబు, వెంకటరెడ్డి, రామిరెడ్డి, ప్రఫుల్ కుమార్, గట్టిగుండె వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో భారీ వర్షం..రైతుల హర్షం

## -వరి నారుమళ్ళు సిద్ధం చేసుకుంటున్న రైతులు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(జూన్ కారేపల్లి19)మండల వ్యాప్తంగా బుధవారం తెల్లవారు జామున ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఈ వర్షంతో రైతులు ఇటీవల సాగుచేసిన పంటలకు ప్రాణం పోసినట్లుంది.గత 25రోజులుగా ఎండ వేడిమితో మండల ప్రజలు అడలి పోయారు.రాత్రి పగలని తేడా లేకుండా తీవ్రమైన ఉభతీతో ప్రజలతో తీవ్ర ఇబ్బంది పడ్డారు.బుధవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఇప్పటికే చాలామంది రైతులు తమ వ్యవసాయ భూములలో పత్తి విత్తనాలు విత్తు కున్నారు. మొదటిసారి పడ్డ వర్షాలకు పత్తి విత్తనాలు విత్యాక వర్షాలు మొఖం నెల రోజులు రైతులు పత్తి విత్తనాలు ఎత్తితే వర్షాలు లేక రెండోసారి కూడా మొలకలు రాకపోవడంతో రైతులు మరల గుప్పులు దున్ని పత్తి విత్తనాలు నాటకానికి సిద్ధమయ్యారు.తర్వాత విత్త నాలు మొలక రాకపోవటంతో, రైతులకు చేసి మల్ల పత్తి విత్తనాల నుకుంటున్నారు.అవి భూమిలోనే ఎండిపోయే పరిస్థితిలో ఉన్న సమ యంలో వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. వరి విత్తనాలను చల్లటానికి వ్యవసాయదారులు రైతులు పత్తి విత్తనాలను నాటని,రైతులు మొదటిసారి పత్తి విత్తనాలను విత్తుతున్నారు.వెటకేలకు వర్షం రాకతో రైతులు ఆనందోత్సవాల్లో ఉన్నారు

# తెలంగాణ రాష్ట్ర మహాసభలకు తరలిన మండల పాత్రికేయులు..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూన్ 19) మండలం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయు) మూడవ రాష్ట్ర మహాసభలకు బుధవారం సింగరేణి మండల జర్నలిస్టులు ఆ సంఘం మండల కన్వీనర్ తేళ్ళ శ్రీనివాసరావు నేతృత్వంలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా కన్వీనర్ తేళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మూడో మహాసభ విజయవంతంగా నిర్వహించేందుకు ఖమ్మం జిల్లా సంఘం సభ్యులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లను నిర్వహించారన్నారు.సుమారు 65 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సంఘానికి అనుబంధంగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘానికి కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఏర్పడిందన్నారు.ఈ సభకు సుమారు ఏడు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వచ్చి తమ ఉపన్యాసాన్ని, జిల్లా నాయకత్వం ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి అభినందించారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై జర్నలిస్టుల సంక్షేమానికి,వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘటించారన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర పాత్రికేయం క్రమశిక్షణ,నైపుణ్యం దిశగా పయనిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరు శ్రీనివాస్, చిన్ని ప్రవీణ్ కుమార్, ముక్కా వెంకటేశ్వర్లు, బానోత్ బాలు, జంగా నరేష్, బోడ అశోక్, భయ్యా నాగేశ్వరరావు, ఆదేర్ల నాగరాజు, ఆదెర్ల శంకర్, రాధా గోవిందు, సతీష్, భూక్యా రామ్ కిషోర్ పాల్గొన్నారు.

# బైక్ ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమా దంలో ఒక యువకుడికి తీవ్ర గాయాలు అ య్యాయి. పెనుబల్లి గ్రామంలో జాతీయ బుధవారం టేకులపల్లి గ్రామానికి చెందిన గద్దం నవీన్ అనే యువకుడు తన బైక్ పై వెళు తుండగా బిసి కాలని వద్ద యూ టర్న్ తీసుకుంటున్న మరో బైక్ ని డీ కొట్టడంతో రోడ్డుపై పడి పోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు క్షతగాత్రుడుని పెనుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లో ఖమ్మం తరలించారు.

# ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**
**-చర్ల,దుమ్ముగూడెం మండలాల్లో పర్యటించిన కలెక్టర్.**






చర్ల,సూర్య (మేజర్ న్యూస్)– వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలోని ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. ఏజెన్సీ మండలాలైన చర్ల, దుమ్ముగూడెం ప్రాంతాల్లో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించారు. చర్ల మండలంలో దండుపేట, రాళ్ల గూడెం గ్రామాల్లో పర్యటించి ఇరిగేషన్, రెవిన్యూ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఏడాది వరదలు తాకిడి అధికంగా ఉంటున్న నేపథ్యంలో అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా ముంపు ప్రాంత గ్రామాలను గతంలో మాదిరిగా గుర్తించి వారికి సంబంధించిన పునరావాస కేంద్రాలను అప్పటికప్పుడు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ప్రధానంగా ఏడు ముంపు మండలాల గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గతంలో ఎక్కడెక్కడ పునరావాస క్రేంద్రాలను ఏర్పాటు చేశారో అదే మాదిరిగా ఇప్పుడు కూడా గుర్తించాలన్నారు. అదేవిధంగా ముంపు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల దృష్టి సారించాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలని,వరదల సమయంలో ఉద్యోగులు ఎవరు అనుమతి లేకుండా ముందస్తు సెలవులు తీసుకోవద్దని తెలిపారు. గతంలో మాదిరిగానే సమన్వయంతో సమష్టిగా పనిచేసి వరదలను విజయవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం ఉండాలని అన్నారు. ముంపు గ్రామాల నుంచి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే దగ్గర నుంచి వారికి కల్పించాల్సిన మౌలిక వసతుల వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడటమే ముఖ్యమన్నారు.ఈ సందర్భంగా చర్ల మండలంలో దేవరపల్లి, దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ జితేష్ పరిశీలించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బడి బయట ఉన్న పిల్లలను త్వరితగతిన గుర్తించి బడిలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా సర్కారు కృషి చేస్తుందని, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధికి బాటలు వేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ జి ఎం, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు,ఇరిగేషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ రాంప్రసాద్,డి ఈ.జే తిరుపతి, అసిస్టెంట్ ఇంజనీర్ ఉపేందర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాము, చర్ల , దుమ్ముగూడెం తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూనంనేని భేటి

**-నియోజకవర్గ సమస్యలపై సుదీర్ఘ చర్చ**
**- మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్**
**- 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు సీఎం అంగీకారం**
**- జిల్లా రైతాంగానికి ఉపయోగపడేలా సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్పుకుసుముఖత**
**- రెవిన్యూ సమస్యలకు పరిష్కారం చూపుతానని సీఎం హామీ**
**- అనతికాలంలోనే నియోజకవర్గ ప్రజలకు అందుతున్న కూనంనేని గెలుపు ఫలాలు**




కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీఅయ్యారు. రాష్ట్ర సచివాలయంలో గంటపాటు జరిగిన చర్చల్లో కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన సమస్యలను కూనంనేని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కూనంనేని ప్రతిపాదించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషనుగా ఏర్పాటు చేయాలనే కూనంనేని ప్రతిపాదనను ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను త్వరలో చేపడతామని సీఎం తెలిపినట్లు కూనంనేని తెలిపారు. అదేవిధంగా కేటీపీఎస్ తొలిగించబడిన ఏ బి సి విద్యుత్ స్టేషన్ల స్థలంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు. జిల్లా రైతాంగ సాగునీరు అవసరాలు తీర్చేందుకు సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారని, అదేవిధంగా పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలు పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారని, ప్రధానంగా పాల్వంచలోని 444, 817, 999, 727 తదితర సర్వే నంబర్లలో నెలకొన్న రెవిన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని సీఎం హామీ ఇచ్చారని, పాల్వంచ కొత్తగూడెం బైపాస్ రోడ్డు, నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేయిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు. ఇప్పటికే వివిధ పథకాలక్రింద సుమారు రూ.12కోట్ల వ్యయంతో అంతర్గ రోడ్లు, డ్రైన్లు పూర్తి కావస్తుండగా ఇటీవలే పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఐదు యూనిట్లతో కూడిన డయలసిస్ కేంద్రాన్ని కూనంనేని సాధించారు. గెలిసిన ఆరునెల్లలోనే నియోజకవర్గ ప్రజలకు గెలుపు ఫలాలు అందుతుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దావల్ సాహెబ్ మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తాటి



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామ మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ దావల్ సాహెబ్ బుధవారం ఉదయం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మాజీ ట్రైకార్ చైర్మన్, తాటి వెంకటేశ్వర్లు మొద్దుల గూడెం లోని ధావల్ సాహెబ్ నివాసానికి చేరుకొని దావల్ సాహెబ్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దావల్ సాహెబ్ ను నమ్ముకున్న వారి కోసం ఆయనకు అప్పగించిన పనిని నిస్వార్థంగా చేసేవారని నిజాయితీకి మారుపేరైన దావల్ సాహెబ్ ను కోల్పోవడం ఆయన కుటుంబానికే కాక ఆయనను నమ్ముకున్న వారికి కూడా లోటు అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి తోపాటు మురహరి రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వర్లు, ఇనపనూరి జమలయ్య బొల్లి కొండ సత్యం, చల్లా చిన్న లక్ష్మణరావు, లాకావత్ రాజు, కల్లోజి నరసింహా, మహిళా నాయకురాలు బోడ పద్మ, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కణితి బుల్లయ్య 28వ వర్ధంతి..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని ఎర్రన్నపేట గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ కణితి బుల్లయ్య 28వ వర్ధంతి కార్యక్రమం బుధవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మారంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కణితి బుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కణితి బుల్లయ్య స్మారక స్తూపం వద్ద సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు దొడ్డా లక్ష్మీనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం మండల పార్టీ సభ్యులు భోగిం నరసింహారావు మాట్లాడుతూ ఆనాడు పెత్తందార్ల ఆగడాలు అడ్డుకొని పేద ప్రజల తరపున ఉద్యమం చేసిన మహా నాయకుడు బుల్లయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సోయం గంగులు ముఖ్య అనుచరుడుగా పనిచేసిన ఘనత బుల్లయ్య దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పేటలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్ర నేత జననాయకుడు ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు కేక్ కట్ చేసి రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వాలకు పార్టీలకు బుద్ధి చెప్పడం కోసం పేద ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవడం కోసం భారత్ జోడో యాత్ర ప్రారంభించి 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించిన నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె పాషా, మండల ప్రచార కార్యదర్శి జల్లిపల్లి దేవరాజు, సత్యవరపు బాలగంగాధర్. మందపాటి వెంకన్న బాబు. ముళ్ళ గిరి కృష్ణ. బండారు మహేష్ రెహ్మాత్. షరీఫ్, సానబోయిన అంజి, సింహాచలం, రాంబాబు, చల్ల రమాదేవి, వెంకటలక్ష్మి, బాబురావు. సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

**– సిడిపిఓ నిర్మల జ్యోతి**





చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –నూతన జాతీయ విద్యా విధానంపై మూడు రోజులు నిర్వహించనున్న శిక్షణా తరగతుల్లో అంగన్వాడి టీచర్లందరూ పాల్గొని శిక్షణ పొందాలని సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు. బుధవారం చంద్రగొండ రైతు వేదికలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానంపై హైదరాబాదులో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో చంద్రుగొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు తరఫున సూపర్వైజర్లు పాల్గొనడం జరిగిందన్నారు.. అక్కడ జరిగిన మాస్టర్ ట్రైనింగ్ వివరాలను మూడు రోజులపాటు అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతుల ద్వారా వివరించి వాటి విధి విధానాలను వివరించనున్నారు. కావున అంగన్వాడి టీచర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం, సూపర్వైజర్లు సుజాత, రాణి, గంగాజలం, బీసీ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)– హైదరాబాద్ సెక్రటేరియట్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట నియోజకవర్గం లోని నెలకొన్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి వినతి పత్రం అందజేశారు. అశ్వారావుపేట నియోజకవర్గం గిరిజన నియోజకవర్గం అయినందున తన నియోజకవర్గానికి అధికంగా నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని ముఖ్యమంత్రిని జారె కోరారు. జారె వినతిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సమస్యల పరిష్కారానికి సహకారమందిస్తానని తెలిపినట్లు పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ, వారికి అండగా నిలుస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారని ముందు రోజుల్లో కూడా ఇలాగే ప్రజల మధ్యనే ఉండి వారికి అండగా నిలవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుక

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదినం పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మిఘాయిలు పంచుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ జనహృదయ నేత త్యాగాల కుటుంబం ఆయన నేపథ్యం అని అన్నారు. జోడో యాత్రతో దేశం మొత్తాన్ని ఏకం చేసి సామాన్యుడిలా పేదల తో పార్టీ కార్యకర్తలతో కలిసి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రజల కష్టాలు తెలుసుకుంటూ వారికి ధైర్యం చెబుతూ భరోసా కల్పిస్తూ కాలినడకన మండుటెండలను సైతం లెక్కచేయకుండా వేలాది కిలోమీటర్లు నడిచిన నిస్వార్థ ప్రజా నాయకుడు మా అందరి అభిమాన యువ నాయకుడు రాహుల్‌గాంధీ అని అన్నారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూసే వరకు రాహుల్ గాంధీ ప్రజా సైన్యంలో ఒక సైనికునిగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, అశ్వారావుపేట సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖలో సమస్యలను పరిష్కరించండి

**–బీజేపీ జిల్లాఅధ్యక్షులు కే వి రంగాకిరణ్**

**–విద్యుత్ శాఖ ఏడి కి వినతిపత్రం అందజేత**

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – విద్యుత్ శాఖలో సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లాఅధ్యక్షులు కే వి రంగాకిరణ్ కోరారు. బుధవారం జిల్లా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న విద్యుత్ సమస్యల పై బుధవారం మండలపరిధిలోని సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ అందుబాటులో లేకపోవడంతో ఏడి టెక్నికల్ వినతి పత్రం అందజేశారు. అనంతరం రంగాకిరణ్ మాట్లాడుతు జిల్లాలో విద్యుత్ శాఖలో సుమారు నాలుగు లక్షల 50వేల సర్వీసులు ఉన్నాయన్నారు. ప్రతి 1000 సర్వీసులకు ఒక లైన్ మెన్, ఒక జూనియర్ లైన్ మెన్ ఉండాలని, కానీ ఆ విధంగా ఈ జిల్లాలో సిబ్బంది లేరన్నారు. అదేవిధంగా జిల్లాలో సుమారు 50 సబ్ స్టేషన్లు ఉన్నాయని ప్రతి సబ్ స్టేషన్ కు కనీసం ముగ్గురు ఆపరేటర్లు ఉండాలని, జిల్లాలో ఉన్న సబ్ స్టేషన్ లలో సుమారు 40 మంది ఆపరేటర్లు తక్కువగా ఉన్నారని తెలిపారు.విద్యుత్ శాఖలో అనేక సంవత్సరాల క్రితం సుమారు 510 పోస్టులు మంజూరైయాయని వాటిలో 200 పోస్టులు భర్తీ కాగా ఇంకా 210 పోస్టులు భర్తీ కావాల్సి ఉందన్నారు. ఆపరేటర్లు సబ్ స్టేషన్ ల కొరత వలన జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు ఎటువంటి సమాచారం లేకుండా ప్రతి గంటకు రెండు గంటలకు విద్యుత్తు సదుపాయం నిలిచిపోవడం జరుగుతుందని, ఈ అప్రకటిత విద్యుత్ కోత జిల్లాలోని 23 మండలాల్లో నిరంతరం కొనసాగుతుందన్నారు. జిల్లాలో ఐదు లక్షల 58 వేల ఎకరాల విస్తీర్ణం సాగులో ఉండగా దానిలో సుమారు లక్ష ఎకరాలకు పైగా బోరు మీద ఆధారపడి వ్యవసాయం సాగుతుందని, ప్రతి గ్రామంలో ఎటువంటి సమాచారం లేకుండా విద్యుత్ కోత వలన బోరు మీద ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ అప్రకటిత విద్యుత్ కోత ఇలానే కొనసాగితే వ్యవసాయం, పంటలు భారీ ఎత్తున నష్టపోయే అవకాశం ఉందని, అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో చిన్న చిన్న కర్మాగారాలతో పాటు వ్యాపారస్తులు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు.ఈ అప్రకటిత విద్యుత్ కోత వలన ఈ జిల్లాలో చాలా ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యం కు కూడా తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. కావలసిన సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని, అదేవిధంగా విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయవలసిందిగా కోరారు. లేని యడల భవిషత్ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరావు, యువమోర్చ జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ ,మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్,ఎస్సి మోర్చ రాష్ట్ర నాయకులు కటికల రంజిత్,గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్ ,కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ ,పాపావత్ నరేందర్, కరకపల్లి నాగరాజు ,కిట్టు తదితరులు పాల్గొన్నారు.




## సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి పై విద్యార్థులకు అవగాహన



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని రుద్రంపూర్ హైస్కూల్ లో నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ అవగాహన కార్యక్రమంపెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నేహా అంబ్రిన్ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి జన్యుపరంగా వచ్చు లోపాల వలన సంక్రమించే వ్యాధి అని విద్యార్థులకు తెలిపారు. సికిల్ సెల్ వ్యాధి అనేది హిమోగ్లోబిన్ ప్రభావితం చేసే రుగ్మతల సమూహమన్నారు. హిమోగ్లోబిన్ శరీరంలో వివిధ రకాల కణాలకు ఆక్సిజన్ అందించడంలో బాధ్యత వహిస్తుందని తెలియజేసారు. విద్యార్థులు బలవర్ధకమైన ఆహారం, రాగి జావాలను ఆహారంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వై చెన్నకేశవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ఉపాధ్యాయులు జయలక్ష్మి, శ్రీదేవి, రుద్రంపూర్ సబ్స్టేషన్ డాక్టర్ బి నవ్య జ్యోతి, హెచ్ఈఓ కే వెంకటేశ్వర్లు, హెచ్ ఎస్ పూర్ణారావు, హెచ్ వి బి చంద్రకాంత్, ఏఎన్ఎం పి రాణి, ఆశాలు యం మనీ, బి లక్ష్మి అంగన్వాడీ టీచర్లు, కృపమ్మ, అనూష , రుద్రంపూర్ స్కూల్ టీచర్లు విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కౌలు బకాయిలు పూర్తిగా చెల్లించండి..





**-కౌల రైతులతో సమావేశం నిర్వహించిన**
**-దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ – సులోచన..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన భూముల కౌలు రైతులు బకాయిలు పూర్తిగా చెల్లించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్– ఖమ్మం సులోచన అన్నారు. బుధవారం ఆమె శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కౌలు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు రైతులు బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే పంట సాగు చేయాలని, కౌలు రైతులకు సమస్యలుంటే లిఖితపూర్వకంగా తెలియజేయలన్నారు. కౌలు రైతులు కౌలు సకాలంలో చెల్లించి దేవస్థాన అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం దేవాలయానికి సంబంధించిన భూములను పరిశీలించి ఆలయ సిబ్బంది పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్, కార్యనిర్వాహణ అధికారులు పీవీ నరసింహారావు, బాలాజీ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, సిబ్బంది వేణుగోపాల చారి, ప్రవీణ్, తోటకూర వెంకటేశ్వర్లు, సూర్యప్రకాశ్రావు, నీలాద్రి ఆలయ సిబ్బంది, బాలాజీ ఆలయ సిబ్బంది, బాలాజీ ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ వనమా గాంధీ, పాలకమండలి మాజీ సభ్యులు చిలుకూరు ఉపేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు పర్సా వెంకటేశ్వరావు, మందపాటి శ్రీనివాసరెడ్డి, చల్లా పుల్లయ్య, సున్నం ముత్యాలరావు, కౌలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్రంటిస్ ఉద్యోగులకు భద్రతపై అవగాహన



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం రేస్క్యూ బృందం వారు జేకే ఉపరితలం గని అప్రెంటిస్ ఉద్యోగులకు భద్రత, ఫైర్ ఫైటింగ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఇల్లందు వి.టి.సి.మేనేజర్ మహేష్ అద్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా గని మేనేజర్ శివప్రసాద్ హాజరై మాట్లాడుతూ యాంత్రిక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని యంత్రాల పనిగంటలు పెంచాలని



బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజువారి లక్షలను అధిగమించాలని బొగ్గు ఉత్పత్తి రవాణాకు ఎటువంటి ఆటంక ములు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఉద్యోగులు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా నందు ఎటువంటి ఆటంకములు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తద్వారా సింగరేణి సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను సులువుగా అధిగమించవచ్చని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించుటకు ప్రతి ఉద్యోగి సహకరించాలని తెలిపారు. తదుపరి సింగరేణిలో అప్రంటిసి ఉద్యోగులకు వై.సి.ఓ.ఏ.క్లబ్ నందు నిర్వహించిన సమావేశంలో వారికీ రక్షణ పై అవగాహన, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రథమ చికిత్స సి.పి.ఆర్. ఎలా చేయాలనే దాని పై మరియు పర్సనల్ డవలప్మెంట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రేస్క్యూ ఇంచార్జ్ అనంత రాములు, డి.జి.యం.పర్సనల్ మోహన్ రావు,ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆదివాసీలను ఎస్టీలుగా గుర్తించాలి

**-వలస ఆదివాసి సమస్యలపై భారీ ర్యాలీ**
**- తాసిల్దార్, రేంజర్ కు వినతి పత్రం**




ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– వలస ఆదివాసి సమస్యలపై బుధవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చత్తీస్గడ్ నుంచి వలస వచ్చిన ఆదివాసీలను ఎస్టీలుగా గుర్తించాలని వారు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పత్రాలు ఇవ్వాలని కోరుతూ హెచ్పి పెట్రోల్ బంకు నుంచి మొదలైన ర్యాలీ తాసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. తాసిల్దార్ పుల్లారావు, అటవీ క్షేత్ర అధికారి రవి కిరణ్ కు ఆదివాసీలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ ముందు జరిగిన కార్యక్రమాలుదేశించి మడకం రవి మాట్లాడారు. వలస ఆదివాసీలపై వివక్ష కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా ఈ ప్రాంతంలో నివాసం ఉంటూ పోడు వ్యవసాయం చేస్తున్న వారికి హక్కు పత్రాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు జాప్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రం ఛత్తీస్గఢ్లో ఆదివాసీలుగా ఉన్న తమను ఇక్కడ ఆదివాసీలు కాదని అనడం భావ్యం కాదన్నారు. ఎస్టీలుగా గుర్తించకపోవడం మూలంగా హక్కు పత్రాలు రావడం లేదని పిల్లల చదువులకు ఇబ్బంది అవుతుందని తెలిపారు. తమ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించకుండా ప్రభుత్వాలు తమను ఓటు బ్యాంకుగా చూడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మడకం సంతోష్, మడవి వీరేష్, ముఖేష్, పోడియం లక్ష్మణ్, పొడియం దినేష్, సోడి చుక్కయ్య, మడివి లక్ష్మణ్, మడివి పవన్ పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

**-ఎంపీఓకి ఐఎఫ్టియు వినతి.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు మండల పంచాయతీ అధికారి(ఎంపీఓ) చిరంజీవికి వినతిపత్రంఅందజేశారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి,రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటంగి వెంకన్న మాట్లాడుతూ నిత్యం గ్రామాలలో పారిశుద్ధ పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులకు 6 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం మూలంగా కార్మిక కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస వేతనం నెలకు రూ 27వేలు ఇవ్వాలని,ఆదివారం సెలవు అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామిశెట్టి నరసింహారావు, తొగర సామెల్ నాయకులు బానోత కిషోర్, భూక్య తిరుపతి, కుంజ శ్రీను, వీరబాబు, అజ్మీర శ్రీను, సాయి పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఐటీడీఏ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆశ్రమ పాఠశాల శంభునిగూడెం ప్రధానోపాధ్యాయులు రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆ పాఠశాలలో భోజన విరామ సమయంలో సంఘాల కతీతంగా ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008 నుండి ఉపాధ్యాయుల బదిలీలు లేవని 13 సంవత్సరాల పాటు ఒకే పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఐటిడిఏ ఉపాధ్యాయులు ఎంతో మానసిక వేదనకు గురవుతున్నారని తక్షణమే ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ యాజమాన్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు ప్రమోషన్ షెడ్యూలు ఇవ్వనట్లయితే స్వచ్ఛందంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామయ్య, హరిలాల్ ,ప్రమోద్, బాలు, వసంత, చిన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి వరదల పట్ల అధికారుల అప్రమత్తంగా ఉండాలి

**-భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో పర్యటించిన కలెక్టర్**
**-అధికారులు సమన్వయంతో పనిచేయాలి...**
**- కరకట్ట వైపు ప్రజలు వెళ్లకుండ భద్రత ఏర్పాటు చేయాలి ...**
**-ముంపు ప్రాంతాల ప్రజలకు పునరవాస కేంద్రాల ను సిద్ధంచెయ్యాలి...**
**-కలెక్టర్ జితేష్ వి పాటిల్...**





భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- గోదావరి వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం ,దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో పర్యటించారు. గోదావరి వరదలు ముంపునకు గురి అయ్యే మండలాలు గ్రామాలలో వరద తాకిడి ఎంత మేరకు ఉంటుందో అంచనా వేసుకొని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఇన్చార్జి అధికారి జితేష్ వి పాటిల్ అధికారులకు ఆదేశించారు. భద్రాచలంలో పర్యటించిన కలెక్టర్ భద్రాచలం కరకట్ట లో తట్టు ప్రాంతాల లోని గోదావరి ముంపుకు గురికానున్న ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ముందుగా విస్తా కాంప్లెక్స్ లోని వరదలకు సంబంధించిన పంపింగ్ మోటార్లను వరద ఎక్కువైనప్పుడు గోదావరిలోకి వదిలే కనెక్షన్ సంబంధించిన పరికరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాలను వరద ముంపునకు గురి అయ్యే కొత్త కాలనీలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గోదావరి వరద పెరిగిన కొద్దీ సి డబ్ల్యూ సి అధికారులు గంటకు ఒకసారి లెవెల్ చూస్తూ ఉండాలని, వరద పెరిగే కొద్దీ నీటిని ప్రత్యేకమైన కెపాసిటీ కలిగిన పెద్ద మోటర్లు అమర్చి వాటి ద్వారా గోదావరిలోకి నీటిని ఎప్పటికప్పుడు బయటకు వదిలి వేస్తూ ఉండాలని అవసరమైతే మోటార్లు అదనంగా ఉంచుకోవాలని సూచించారు... గోదావరి వరదలు పెరిగిన కొద్దీ లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజలను ఎవరిని గోదావరి కరకట్ట వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు సి డబ్ల్యూ సి అధికారులు ఏమాత్రం అజాగ్రత్త చేసిన జరగవలసిన నష్టం జరిగిపోతుందని, అందుకు ముందుగానే ప్రమాదాన్ని పసిగట్టి అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. త్వరలో గిరిజన గ్రామాలు వరద తాకిడికి గురికాకుండ ప్రత్యేక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారం చేపట్టాలని, అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. ముందు జాగ్రత్తగానే పునరావాస కేంద్రాలు అవసరమైన చోట ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామాలలో వరద వచ్చే సూచనలు ఉన్నాయని తెలవ గానే ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఏమాత్రం వరద వచ్చిన వెంటనే ఆ గ్రామాలలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి నిర్దిష్టమైన ప్రణాళికలు సంబంధిత అధికారులు తయారు చేసుకోవాలని అన్నారు. వరద తాకిడికి గురి అయ్యే గ్రామాల ప్రజలకు, పశువులకు ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అన్నారు. అలాగే వర్షాలు పడినప్పుడు నీరు డ్రైనేజీలలో నిలవ ఉండ కుండా త్వరగా బయటికి వెళ్లిపోయే విధంగా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని, ఏమాత్రం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోతే నీరు నిలిచిపోయి ఇండ్లలోకి నీరు వచ్చే అవకాశం ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ ఈవోకు ఆదేశించారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన కలెక్టర్

**-విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు, వార్డెన్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి...**
**-మెనూ ప్రకారం విద్యార్థులకు పుష్టికరమైన ఆహారం అందించాలి ..**
**-పిల్లలకు ప్రత్యేకమైన వైద్యం అందించాలి...**
**-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )- గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు మెనూ ప్రకారం పుష్టికరమైన ఆహారము అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఇన్చార్జి ప్రాజెక్టు ఆఫీసర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసి మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం పెడుతున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ,వేసవి సెలవులకు ఇండ్లకు వెళ్లి తిరిగి పాఠశాలల్లో చేరిన విద్యార్థుల పట్ల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, వాతావరణం స్థలం మార్పు వలన పిల్లల ఆరోగ్యములో మార్పులు సంభవిస్తాయని కనుక గమనిస్తూ ఉండాలని, ఎవరైనా పిల్లలు అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో ముఖ్యంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండ టాయిలెట్, మంచినీరు, బాత్రూమ్స్, కరెంటు, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, తప్పనిసరిగా ఉండాలని అన్నారు. వర్షాకాలం పిల్లలు రాత్రిపూట బయటకు రాకుండ భద్రత కల్పించాలని విషపూరితమైన క్రిమి, కీటకాలు, పాములు, తేళ్లు సంచరిస్తూ ఉంటాయని సంబంధిత సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయన సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం పాఠశాల నిర్వహణ తీరు చాలా బాగుందని, ఇదేవిధంగా ప్రతిరోజు పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, డి డి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఏసీఎంవో రమణయ్య, ఏ టి డి ఓ నరసింహారావు, పాఠశాల హెచ్ఎం సుభద్ర, తాసిల్దార్ శ్రీనివాస్, ఈవో జిపి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయునికి పదోన్నతి



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేసి, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతుల భాగంగా పోలేబోయిన అనిల్ కుమార్ పి ఈ టి నుండి ఫిజికల్ డైరెక్టర్ గా పదోన్నతి పై మణుగూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామానుజవరం వెళ్తున్న సందర్భంలో దీనికి సంబంధించిన నియామక పత్రం జానంపేట ప్రధానోపాధ్యాయురాలు కారం విజయలక్ష్మి. అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని భారీ కేకును కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టేకులపల్లి లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)- కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ 54 వ, జన్మదిన వేడుకలను టేకులపల్లి మండల పార్టీ క్యాంప్ కార్యాలయంలో మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ . సెల్ జిల్లా కన్వీనర్ రసమళ్ళ నర్సయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల. రజిని,కాంగ్రెస్ మైనార్టీ విభాగం రజియా బేగం జిల్లా నాయకులు ఈది గణేష్, బండ్ల శ్రీనివాస్ రావు,పూన్య నాయక్,మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యానాయక్, ఎదళపల్లి బాబు, బోడ భీముడు, మూడ్ సంజయ్, వీరన్న,బలేం ప్రకాష్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ హాస్టల్స్ సమస్యల పరిష్కారానికై జిల్లా అధికారులకు వినతి పత్రం





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో సంక్షేమ శాఖల జిల్లా అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం జిల్లా ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి గుడికందుల.జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కలిసి వసతి గృహాల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. హాస్టల్స్ ప్రారంభం అయిన సందర్భంగా, అన్ని వసతి గృహాల్లో మైనర్ రిపేర్లు చేయించాలని శానిటేషన్ కొరకు ప్రత్యేకంగా నిధులు సమకూర్చాలని, వసతి గృహాలకు కల్లర్స్ (వైట్ వాష్) వేయించాలని ఎలక్షన్ డ్యూటీ చేసిన వారికి నిబంధనల ప్రకారం ఈ.ఎల్స్ మంజూరు చేయాలని, మొదలగు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించారు ,త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ హాస్టల్స్ వెల్ఫేర్ ఫోరం, జిల్లా అధ్యక్షులు, కోటపాటి రుక్మారావు, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ ఎం.వీరయ్య, కోశాధికారి కె.తిరుపతిరావు, కల్చరల్ సెక్రెటరీ ఎన్.విజయ, ఈసీ మెంబర్ ఎం.వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు!



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలోఏఐసీసీమాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులుశ్రీ రాహుల్ గాంధీ గారి54 వజన్మదిన వేడుక ఘనంగా నిర్వహించిభారీ కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారుఈ వేడుకలోముఖ్య అతిథిగాటిపిసిసి జనరల్ సెక్రెటరీశ్రీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారుపాల్గొనిఈ సందర్భంగా ప్రసంగిస్తూ,దేశంలో భారత్ జోడు యాత్రచేపట్టిఅనేక రాష్ట్రాలు పర్యటించి,ప్రజల స్థితిగతులు,సమస్యలను తెలుసుకున్నమహా నాయకుడని,బిజెపి ప్రభుత్వంఈ దేశంలోకులాలు మతాలమధ్య చిచ్చు పెడుతూరాముడి పేరు చెప్పుకొని,హిందువులనుఓట్లు అడుక్కుంటుందనిఈ సందర్భంగా పేర్కొన్నారు,జోడు యాత్ర ద్వారాఅన్ని మతాలవారు,అన్ని ప్రాంతాల వారుఒకటేనని చాటిచెప్పారుఈ దేశం కోసంప్రాణాలుఅర్పించిన కుటుంబంఅనిఅలాంటి కుటుంబం నుంచి వచ్చినరాహుల్ గాంధీగారినిప్రధానమంత్రి చేసే వరకుమనందరం కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగింజల నరసింహారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ ఎంపీటీసీ సభ్యులునల్లమోతు లక్ష్మయ్య మాలోతు శంకర్ నాయక్ సొసైటీ అధ్యక్షులుగుజ్జర్లపూడి రాంబాబు ధనియాకుల హనుమంతరావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుదేవళ్ళ రామకృష్ణ కిసాన్ సెల్ మండల అధ్యక్షులువరి కోళ్ళ సైదులు మండల బీసీల అధ్యక్షులుచల్ల మల్లయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షులురాయబారం కవి రాజు మండలమహిళా అధ్యక్షురాలుదారావత్అనురాధ,మండల నాయకులు, మాజీ సర్పంచులు అన్ని గ్రామాల గ్రామఅధ్యక్షులు అన్ని గ్రామాల గ్రామ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 19 :

పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రధాన అనుచరులు కిసాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం బ్రహ్మా రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో ఘనంగా బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను వారు జరుపుకున్నారు. అందులో భాగంగా వారు భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో ప్రముఖ పాత్రికేయులు గంగుల గోపాలరావు (గోపీ) తండ్రి గంగుల పుల్లయ్య ఇటీవల గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం పాఠకులకు విదితమే. అందులో భాగంగా పుల్లయ్య మృతి పట్ల శీలం బ్రహ్మా రెడ్డి పుల్లయ్య భౌతిక కాయాన్ని సందర్శించి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. శీలం మాట్లాడుతూ, పుల్లయ్య సేవలు అందరికీ ఆదర్శనీయ మని, పుల్లయ్య లేని లోటు చాలా బాధాకరమని, బ్రహ్మారెడ్డి మీడియాతో అన్నారు. ఈ కార్య క్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



వనుకూరు నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కల్లూరు మండల బీ సీ సెల్ మండల అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ, అయులూరి శ్రీనివాసరెడ్డి, యరమల నర్సిరెడ్డి, బాజీ అబ్జల్, రావూరి సీతారాములు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గ గిరిజన హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదాం..

**-పోడు భూముల రైతులందరికీ ప్రభుత్వం బోర్లు,విద్యుత్ సౌకర్యం కల్పించాలి..**

**-గిరిజన ఆశ్రమ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి..ఉపాధ్యాయులను నియమించాలి.**

**-నేడు వైరాలో జరుగు గిరిజన సంఘ రాష్ట్ర శిక్షణ తరగతులను జయప్రదం చేయండి..**

**-వైరా సభకు హాజరవుతున్న స్థానిక వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,గిరిజన సంఘం సంఘం నాయకులు..**

**-చీమలపాడులో జరిగిన గిరిజన సంఘం సమావేశం... మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూన్ 19) మండలంలోని అన్ని గ్రామాల్లో గిరిజన ప్రాంతాల్లో ఉద్యమం పాల్గొనేటట్లు.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అటవీ నియమాల చట్టానికి రద్దుకై గిరిజనులను ఏకం చేసి ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తామని,తెలంగాణ గిరిజన సంఘం సింగరేణి మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్ తెలిపారు. బుధవారం చీమలపాడులో జరిగిన గిరిజన సంఘం సమావేశం అజ్మీర రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగింది. సంవత్సరాలు ఆయన మాట్లాడుతూ... పోడు రైతులందరికీ ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధి కొరకు బోర్లు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు.గిరిజన రైతుల అప్పులు పాలు కాకుండా బ్యాంకుల ద్వారా వ్యవసాయ రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో సమస్యలతో సతమతం అవుతున్నాయని వెంటనే ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించి ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యను పరిష్కరించి పర్మినెంట్ ఉపాధ్యాయ పోస్టులను నియమించాలని డిమాండ్ చేశారు.నిరంతరం గిరిజన హక్కుల కోసం పోరాడుతున్న కార్యకర్తలకు నేటి నుంచి 20 ,21 వరకు వైరాలో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులను



జయప్రదం చేయాలని కోరారు.శిక్షణ తరగతులకు ప్రారంభ సభకు వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్,గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్,రాష్ట్ర సహాయ కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం,పార్యాంశాలు బోధిస్తారని తెలిపారు.గిరిజన సంఘం పోరాటాలకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మాలోత్ శ్రీను అజ్మీర శ్రీను,చందర్,,రమేష్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతుల పట్ల హర్షం

**-పి ఆర్ టి యు కామేపల్లి శాఖ**

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయుల పండిట్ పీఈటీల అప్గ్రేడేషన్ మరియు పదోన్నతుల ప్రక్రియను ఎట్టకేలకు ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసినందుకు పి ఆర్ టి యు కామేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు పి రాములు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేలమంది ఉపాధ్యాయులు పదోన్నతులు పొందారని, అదేవిధంగా అనేక పాఠశాలల్లో ఖాళీ పోస్టులు భర్తీ అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదములు అభినందనలు తెలిపారు. అదేవిధంగా మిగిలిపోయిన ఉపాధ్యాయుల బదిలీలను కూడా ఎన్ని ఆటంకాలు ఎదురైనా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలలో విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లించేలా చర్యలు



తీసుకోవాలని మరియు పాఠశాలల్లో పరిశుభ్రతకు పార్ట్ టైం వర్కర్లను పునర్ నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి కె.వి రమణ జిల్లా కార్యదర్శి ఎస్ నాగిరెడ్డి నాయకులు జైబ మురళీధర్ రెడ్డి టి వెంకన్న డి మాలిక బి జయ సునీత మాధవి తదితరులు పాల్గొన్నారు

# జిల్లాకు ఐటీడీఏ సాధన లక్ష్యంగా పోరాటాల రూపకల్ప

-పేదలకు ఇల్లు, పోడు రైతులకు హక్కు పత్రాలు సమస్యపై కృషి.
-గిరిజనులకు వ్యతిరేకమైన అటవీ నియమాల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి
-తండాలను పంచాయతీలో గుర్తించిన వాటినే రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలి
-తండాలలో గిరిజన విద్య- ఆశ్రమ పాఠశాల సమస్యలపై ఫోకస్ పెడతాం...
-గిరిజనులను ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం....
-నేటి నుంచి వైరాలో జరిగే గిరిజన సంఘం రాష్ట్ర శిక్షణ తరగతులలో కార్యకర్తలు దిశా- నిర్దేశం చేస్తాం...
-తెలంగాణ గిరిజన సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి.భూక్యా వీరభద్రం

వైరా.సూర్యమేజర్ న్యూస్:-



రాష్ట్రంలో గిరిజనులు అత్యధిక ఉన్న జిల్లా కేంద్రాలలో ఐటీడీఏల సాధించడమే లక్ష్యంగా భవిష్యత్తు పోరాటాలు రూపకల్పన చేస్తాం అని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం వెల్లడించారు. వైరా కేంద్రంలో నేటితో జరుగు రాష్ట్ర స్థాయి కార్యకర్తల రాజకీయ సామాజిక శిక్షణ తరగ తులు సందర్భంగా పత్రికలతో ఆయన మాట్లా డతా, గిరిజనుల అత్యధిక ఉన్న జిల్లా కేంద్రాలు ఖమ్మం, మహబూబాబాద్, దేవరకొండ, తదితర ప్రాంతాల్లో ఐటీడీఏ కోసం అనేక ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఐటీడీఏ ల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని అట్టి హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేసి ఐటీడీఏలు ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజనులకు విద్య,ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పనకు మరియు వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులకు సహాయపడటానికి ఐటీడీఏ ఉపయోగపడుతుందని తెలిపారు. గిరిజన తండాలో ప్రభుత్వ విద్య అందని ద్రాక్ష లా చరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తండాలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో అనేక చోట మూతపడ్డాయని, గిరిజన విద్యా పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేయాల్సిన అవసరం ఉందని, కనీసం తండాకు ఇద్దరు ఉపాధ్యాయులు పోస్టులు నియమించాల్సిన అవసరం ఉందని, కనీస సౌకర్యాలు కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. తండాలలో ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ విద్య అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన గిరిజన వ్యతిరేక చట్టమైన అటవీ నియమాలు చట్టాన్ని రద్దుచేసి హక్కులను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన సంఘాల పోరాట ఫలితంగా తండాలను గ్రామపంచాయతీ గుర్తించి రెవెన్యూ గ్రామాలుగా గుర్తించకుండా నిలుపుదల చేయటం వల్ల తీవ్రమైన నష్టం జరుగుతుందని, వెంటనే ప్రతి గిరిజన గ్రామ పంచాయతీని రెవిన్యూ గ్రామాలుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ ద్వారా నడుస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో సమస్యలతో సతమతం అవుతూన్నారని, పర్మినెంట్ టీచర్ పోస్టులు లేక విద్యార్థుల అవస్థలు పడుతూ సరైన విద్య అందించకపోతే భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాద ఛాయాలు కనబడుతున్నాయని, వెంటనే ఆశ్రమ పాఠశాలల్లో మౌలికమైన సమస్యలను పరిష్కరించి తగిన స్థాయిలో ఉపాధ్యాయ పర్మనెంట్ పోస్టు కేటాయించి ఇంగ్లీష్ విద్య ప్రవేశపెట్టి అభివృద్ధి చేశారు. గురుకుల విద్య సంస్థలు సొంత భవనాలు నిర్మించాలని, విద్యా ప్రమాణాలు పెంచడానికి నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. పోడు సాగు చేస్తున్న రైతులకు భూమి నుంచి ఖాళీ చేయించే ప్రయత్నాన్ని ప్రభుత్వం అడ్మిషన్ శాఖ అధికారులు మానుకొని, పోడు వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించి ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. హక్కు పత్రాలు రాని రైతుల భూములకు వెంటనే హక్కు పత్రాలు కనిపించి, సాగునీటి కొరకు బోర్లు విద్యుత్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని, పోడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. గిరిజన రైతులకు విత్తనాలు, బ్యాంకు రుణాలు, ఉచితంగా అందించి సాయపడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇల్లు లేని పేద గిరిజనులకు వెంటనే ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేసి సామాజికంగా అభివృద్ధి చేసినప్పుడే తెలంగాణ సమగ్ర అభివృద్ధికి నోచుకుంటుందని అన్నారు. గిరిజనులకు ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టు భర్తీ చేయాలని నిరుద్యోగులైన యువతకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళిక స్పందించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దళిత గిరిజనులు బడుగు బలహీన వర్గాల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తే రాష్ట్రం అభివృద్ధిలో ముందు భాగాన ఉంటుందని, ప్రజలు మార్పును కోరినట్టుగా ప్రభుత్వాలు కూడా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని తగిన స్థాయిలో మౌలికమైన సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించి అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. గిరిజనులందరు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఐక్యం చేయడం కోసం వైరా కేంద్రంగా జరిగే రాజకీయ సామాజిక శిక్షణ తరగతులు కార్యకర్తలకు సామాజిక అవగాహన సమస్యలపై కృషి చేసే విధంగా భవిష్యత్తు గిరిజన హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం చేయటానికి రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

## ప్రధాన కాలువ నుంచి పాలేరు పాత కాలువకు నీటి సరఫరా చేయాలి

-ప్రసాద్ రెడ్డి ని కోరిన పాలేరు పాత కాలువ రైతులు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని ప్రధాన కాలువ నుంచి పాలేరు పాత కాలువ కు నీళ్లు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని పాలేరు పాత కాలువ ఆయకట్టు రైతులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. బుధవారం ఆయకట్టు రైతాంగంతో కలిసి పాలేరు పాత కాలువ ను పరిశీలించారు. మండలం లోని చెన్నారం, మంద్రాజుపల్లి కొత్తూరు, రామచంద్రాపురం, సుర్దేపల్లి,పైనంపల్లి, బోదులబండ గ్రామలకు చెందిన రైతులు తమ గోడు వినిపించారు. పాలేరు పాత కాలువ కు నీటి సరఫరా సక్రమంగా జరగక పంటలు ఎండిపోయి నష్టపోతున్నామని అన్నారు.రాజేశ్వరపురం గ్రామం వద్ద ప్రధాన కాలువ కు పాలేరు పాత కాలువ కు అనుసంధానం చేస్తూ పైపులు ఏర్పాటు చేయటం వలన.రెతులు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. వేసవి కాలంలో ఇటు సాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. కాలువలకు అనుసంధానం చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. 20 ఏళ్ల నుంచి ఈ సమస్యను నూతన చెపుతున్న పాలకులు పట్టించుకోవటం లేదని ప్రసాద్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి సమస్యను పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు రిజర్వేరులు సామర్థ్యం ఉంటుందని అన్నారు. రైతు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, సురపనేని రామకృష్ణ,రైతు ప్రతినిధులు చింత నిప్పుల సైదులు,అప్పారావు వజ్జా శ్రీనివాసరావు, ఎర్రబాబు,హనుమంతరావు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అవామే హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్

### -: 300 మందికి ఖుర్బానీ మాంసం పంపిణీ

ఖమ్మం జూన్ 19 :సూర్య మేజర్ న్యూస్








అవామే హిందీ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది పేదలకు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఖుర్బాని మాంసాన్ని పంపిణీ చేశారు. స్థానిక రమణ గుట్ట ప్రాంతంలోని రెహమానియా మసీదులో బుధవారం ట్రస్ట్ చైర్మన్ హాఫీజ్ జవ్వాద్ అహ్మద్ ఆధ్వర్యంలో ఖుర్బానీ మాంసం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జవ్వాద్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ధార్మిక ,సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోందని , ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి దానికి అను గుణంగా వివిధ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ముఖ్యంగా రంజాన్, బక్రీద్ పర్వ దినోత్సవాలను పేదలు కూడా నిర్వహించే విధంగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్స్ లను , మాంసాన్ని పంపిణీ చేయడమే కాకుండా నిరుపేద యువతల వివాహానికి కూడా ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. తీవ్రమైన నీటి ఎద్దడి ఎదురుకొనే ప్రాంతాలలో బోర్వెల్స్ ఏర్పాటుకు కూడా వితరణ చేస్తుందన్నారు. ఖుర్బానికి సరైన అర్థం... అల్లా , ఆఖరి ప్రవక్త మహమ్మద్ ( స) బోధలను అనుసరించడమే అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన బి.ఆర్.ఎస్ మైనార్టీ వింగ్ అధ్యక్షులు మహమ్మద్ తాజ్ బాబా మాట్లాడుతూ హాఫీజ్ జవ్వాద్ అహ్మద్ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సంవత్సరం బక్రీద్ సందర్భంగా అనేక గ్రామీణ ప్రాంతాలలో సుమారు 1200 మందికి ఖుర్బానీ మాంసం పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు. హాఫీజ్ జవ్వాద్ ఇటువంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు నాగుల్ మీరా, కార్యదర్శి సైదా, ఇమామ్ మౌలానా షేక్ అబ్బాస్ , మౌజన్ షేక్ హుస్సేన్ , సయ్యద్ అక్రమ్, షేక్ సుభాని , షేక్ అల్లావుద్దీన్ తదితలు పాల్గొన్నారు.

# అపోహలొద్దు..పేదలకు గూడు కల్పించే భాధ్యత సిపిఐదే

**– దళారులు, పైరవీకారుల పట్ల లబ్ధిదారులు అప్రమత్తంగా ఉండాలి**

**– డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలను సందర్శించిన బృందం**





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పాతకొత్తగూడెంలో పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అర్హతపొందిన లబ్ధిదారులు అపోహపడొద్దని, పెదలు, అర్హులైన లబ్దిదారులకు పాత కొత్తగూడెంలో కేటాయించిన స్థలాల్లో స్వేచ్ఛగా ఇండ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య తెలిపారు. ఈ మేరకు పాతకొత్తగూడెంలోని పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాల ప్రాంతాన్ని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సిపిఐ నాయకులు, కౌన్సిలర్ల బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ కొందరు దళారులు, పైరవీకారులు లబ్ధిదారుల్లో అపోహలు సృష్టించి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని, వీరిపట్ల లబ్ధిదారులు అప్రమొత్తంగా ఉండాలని సూచించారు. పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని, త్వరలో అందుకు సంబందించిన పనులు ప్రారంభం అవుతాయని అన్నారు, ఇండ్ల స్థలం మంజూరు కాబడిన లబ్దిదారులకు ప్రత్యేక కోటా క్రింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగించేందుకు ఎమ్మెల్యే కృషిచేస్తున్నారని, ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులు, మంత్రి, ముఖ్యమంత్రితో సంప్రదించిపులు జరిపారని తెలిపారు. ప్రతినిధి బృందంలో కౌన్సిలర్లు భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి.సత్యనారాయణ చారి, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, యూసూఫ్, నేరెళ్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, గౌని సురేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, రామారావు, గడ్డం ప్రభాకర్, జలీల్, కొత్తూరు రవి, పలువురు లబ్ధిదారులు ఉన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**–పాల్గొన్న తాండ్ర ప్రభాకర్,బత్తుల అంజి**





ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి కేక్ కట్ చేసి కార్యకర్తల కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసి ఎస్ చైర్మన్ కరుటూరి కృష్ణ, మాజీ సర్పంచ్ కారం సుదీర్, మాజీ ఉప సర్పంచ్ శనగపటి అంజి, కాంగ్రెస్ మండల నాయకులు గాడి తిరుపతి రెడ్డి ,ఖాదర్ బాబా, సురభి రాజేష్, పామర్తి కృష్ణ, వేముల రోశయ్య ,కొడిమా వెంకట్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేకు జహీర్, ఎస్ సి సెల్ అధ్యక్షులు పాలకుర్తి రవి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దుగ్గి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని తోగ్గుడెం ఫంక్షన్ హాల్లో సవలం అనిల్ కుమార్, అనూష ఏకైక పుత్రుడుమొదటి పుట్టినరోజు వేడుకకు జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ శరీఫుద్దీన్ హాజరై చిరంజీవి ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో గొల్లగూడెం ఎంపీటీసీ ఎనిక రవి బాబు, గౌందిగూడెం ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతపురి సతీష్ కుమార్,జోగు రాజు,సోంపల్లి రఘు, ఏఎంసి మాజీ డైరెక్టర్ తెల్లం వీరభద్రం, రావులపల్లి వెంకటనర్సయ్య, బిట్ర, జగంబరావు, రావులపల్లి నరసింహారావు, గుర్రం తిరుప రాజుకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మండలకేంద్రంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో ఏఐసిసి అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అంకంపాలెంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్)–మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, జారే యువసేన బాధ్యులు కాకా రమేష్ ఆధ్వర్యంలో భావితరాల ప్రధాని, ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచి, రాహుల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాకా రమేష్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ జీవితాన్ని దేశ ప్రజలకు అంకితం చేశారని ప్రధానమంత్రిలు చేసే అవకాశం ఉన్న దేశం కోసం త్యాగాలు చేసిన వంశంలో రాహుల్ గాంధీ జన్మించేరని అన్నారు. ఆర్థిక మేధావి మన్మోహన్ సింగ్ ను ప్రధానమంత్రి చేసిన ఘనత ఇందిరమ్మ వంశానికే దక్కుతుందన్నారు. ఈ క్రమంలో ఎప్పటికైనా రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూసే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోండ్ శ్రావణ్, వగ్గిల పొట్టి, కోండ్రు సాయి, రాజు,సతీష్, శ్రావణ్, వెంకటరావు, వితేజ్, ప్రవీణ్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలోని డిసిసి కార్యాలయంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్‌ల ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూభారతదేశాన్ని సంఘటితం చేయడానికి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి భారతదేశ ప్రజలలో ప్రతి ఒక్కరూ ప్రేమ అనురాగాలతోనే జీవించాలని ప్రతి ఒక్క యువకుడు కూడా భారతదేశంలో అగ్రగామిగా భారతదేశాన్నించడానికి రాహుల్ గాంధీ స్ఫూర్తినిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 29 వ వార్డు కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్ ,యువజన నాయకులు నరాల రాజేష్, మోతే సుకుమార్, కళ్యాణ్ కుమ్మరి, కుమ్మరి రవి, కుమ్మరి భరత్, తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలి



-గ్రామ సభలో ఎంపీడీవో జమలారెడ్డి.

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ )- వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజన్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం పొంచి ఉండడంతో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను పాటించి చేసిన వ్యాధులను తరిమికొట్టాలని మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి అన్నారు. బుధవారం మొరంపల్లి బంజర్ గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామ సభలో ప్రజల నుండి పలు సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపుతానన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రధానంగా గ్రామంలో నీళ్లు నిలువ ఉండకుండా పూర్తిస్థాయిలో డ్రైనేజీ క్లీనింగ్, సిసి రోడ్లు, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు, అవసరమైన చోట విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు, వీధి రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రత, దోమల వాలకుండా పాగింగు, గ్రామం మొత్తం బ్లీచింగ్ చల్లుట, అవసరమైన కాడ వీధిలైట్లు అమర్చుట, ప్రమాదకర విద్యుత్ వైర్లు తొలగించి కొత్త లైన్లు ఏర్పాటు చేయటం, వంటి సమస్యలను ప్రజల నుండి స్వీకరించిన వాటిని త్వరితగతిన పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. పాగింగు, బ్లీచింగ్ రెండు మూడు రోజుల్లోనే గ్రామంలో చల్లిస్తానని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా చెత్త ట్రాక్టర్ తమ ఇంటి ముందుకు వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని కోరారు. సీజన్ వ్యాధుల పట్ల గ్రామస్తులు సంపూర్ణ సహకారం కావాలని కోరారు. ముందస్తు చర్యలకు తామెప్పుడు కృషి చేస్తానని తెలిపారు. సంపూర్ణమైన ఆరోగ్యంతో మండల ప్రజలు ఉండాలని ఆకాంక్షించారు. వ్యక్తిగత శుభ్రత పై ప్రజల్లో చైతన్యం పరిచేందుకు గ్రామ వీధుల్లో ర్యాలీలో, అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని, గ్రామస్తులు , పారిశుధ్య కార్మికులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి లో 158 కేజీలు గంజాయి పట్టివేత



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - మండలంలో భారీ గంజాయిని టేకులపల్లి పోలీసులు పట్టుకున్న సంఘటన బుధవారం జరిగింది. టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్ కథనం ప్రకారము. టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్యా తండా వద్ద ఎస్సై సైదా రహూఫ్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ,ఒక మారుతి బ్రెజా టీజీ 03 0141లో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు పెనుగొండ వెంకట రాజు , బోదాసు తిరుపతిలు 79 ప్యాకెట్లలో 158 కేజీల గంజాయిని ఒరిస్సా రాష్ట్రం మల్కాన్ గిరి ప్రాంతం నుండి మహారాష్ట్ర, షోలాపూర్ నకు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు.దీని విలువ సుమారుగా రూ.39లక్షల 50వేలు ఉంటుందన్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ సైదా రాహుఫ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డానియల్ మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రత కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటంలో మనమందరం భాగస్వాములు కావాలని, ఆయనకు అండగా ఉంటూ కార్యకర్తలందరం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని దానియల్ కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బడుగు సాంబమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, అఖిలభారత పంచాయతీ పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ ఎండి ఇబ్రహీం, పట్టణ కార్యదర్శి జాఫర్, ఎన్ ఎస్ యు ఐ ,యూత్ కాంగ్రెస్, మహిళా సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జిల్లా అరవైశ్య మహాసభ అధ్యక్షుడిగా దారా రమేష్



-నియామక పత్రం అందజేసిన అమరవాదిలక్ష్మీనారాయణ

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అరవైశ్య మహాసభ కు ఇటీవల నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన దారా రమేష్ కి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాదిలక్ష్మీనారాయణ చేతుల మీదుగా బుధవారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో నియమాక పత్రాన్ని అందజేసారు. అనంతరం దారా రమేష్ ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ఆగిరి వెంకటేష్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయ భాస్కర్, చంద్రుగొండ మండలం అధ్యక్షుడు పసుమర్తి శేషగిరిరావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ధారా నగేష్, సంకా కృపాకర్, దారా ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన జితేశ్ వి.పాటిల్ ని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ టి.శేషంజన్ స్వామి, మేనేజర్ ఎల్ .వి సత్యనారాయణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో మున్సిపాలిటీ స్థిగతులని వివరించి ప్రగతి పథంలో నడిపించటానికి సహకరించాలని కలెక్టర్ ని కొరటం జరిగినది.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జ్యోతి అనాధ ఆశ్రమంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి, వృద్దులకు బ్రెడ్డు, పండ్లు పంపిణి చేశారు. అనంతరం సీనియర్ నాయకులు ఎం ఏ రజాక్ మాట్లాడుతూ గతంలో అనాథ ఆశ్రమంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, రాష్ట్రంలో ఇందిరమ్మ పరిపాలన వచ్చిందని కొనియాడారు. ఆశ్రమంలో సమస్యలను తెలుసుకొని వారికి భరోసా ఇవ్వడం జరిగినది. ధర్మ రావు మాట్లాడుతూ ఆశ్రమంలో ఏదైన సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మేమందరం నీకు సహాయం చేస్తామని నిర్వాహకులకు హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, కాసులు వెంకట్,మాద శ్రీరాములు, కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్, కౌన్సిలర్ తంగేళ్ల లక్ష్మణ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి పాషా, డాక్టర్ ఖాన్, భీమ శ్రీధర్ , ఐఎన్టియుసి నాయకులు కోటేశ్వరావు,మండల నాయకులు గూగు లోత్ బాలు, కాంగ్రెస్ నాయకులు ఎంఏ రెహమాన్, శ్రీనివాస్ ,ప్రభాకర్,బర్మావత్ హరి , తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీఓ గా బత్తిన శ్రీనివాస్ బాధ్యతలు.



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిషత్ అధికారిగా బత్తిన శ్రీనివాస్ బుదవారం భాద్యతలు స్వీకరించారు. మండలపరిషత్ అధికారినిగా ఉన్న ఆర్ రమాదేవి అనారోగ్యం దృష్ట్యా సెలవు తీసుకోగా జిల్లాకలెక్టర్ ఉత్తర్వుల మేరకు మండల పంచాయతీ అధికారిగా ఉన్న బత్తిన శ్రీనివాస్ మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపి రేసు ఎల్లయ్య ప్రభుత్వ వైద్యులు రేవంత్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, రమేష్, జీవన్, జబ్బార్, సతీష్, అన్వేష్, వెంకటేశ్వర్లు, అనురాధ ఎంపిడబ్ల్యూ దాస్ మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనీమియా పై అవగాహన..



అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)- సికిల్ సెల్ అనీమియా (రక్తహీనత) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె ప్రియాంక సూచించారు. ఆమె బుధవారం మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా పై ఆమె అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన నిర్మాణ అవగాహన కార్యక్రమాలు మండలంలో జూన్ 19వ తేదీ నుండి జూలై 3 వరకు కొనసాగుతాయని, గురుకులాలు పాఠశాలల్లోని విద్యార్థినిలు అందరూ స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు. అనీమియా లక్షణాలు రక్తహీనత, బాధాకరమైన ఎపిసోడ్ లో నొప్పి, చేతులు కాళ్లు వాపు, ఇన్ఫెక్షన్లు, దృష్టి సమస్యలు వస్తాయన్నారు. వైద్యుల సలహాలు సూచనల మేరకు ఔషధాలను వినియోగిస్తే అనిమీయను నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్, వైద్య సిబ్బంది పుల్లమ్మ, ఎస్తర్ రాణి, కృష్ణయ్య, జ్యోతి, శారారాణి, ఆశల ,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన గురుకుల విద్యాలయాలలో సరుకులు సరఫరా కొరకు టెండర్ల ఆహ్వానం

**-ఎస్సీ ఎస్టీ సరఫరాదారులకు 40 శాతం రాయితీ ఉంటుంది**

**-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఇన్చార్జి అధికారి జితేష్ వి పాటిల్**



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)- 2024-25 విద్యా సంవత్సరమునకు గాను ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో 27 గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలు, ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాలకు అవసరమైన కోడిగుడ్లు, కూరగాయలు,పండ్లు, స్కిన్లెస్ చికెన్, కేటరింగ్ సేవలు, స్వీపింగ్, శానిటేషన్ సేవలు మ్యాన్ పవర్ సరఫరా చేయుటకు ఆసక్తిగల, సంబంధిత వ్యాపారంలో అనుభవం గల అమ్మకం దారుల నుండి సీల్డ్ టెండర్లు మండలాల వారీగా అలాగే స్విపింగ్, శానిటేషన్ సర్వీసు కొరకు విద్యాలయాల వారిగా కోరుచున్నట్లు ఐటిడిఏ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.టెండర్ షెడ్యూల్ నియమ నిబంధనలు తదితర వివరములు షెడ్యూల్ ఒక్కంటికి ప్రాంతీయ సమన్వయ అధికారి రీజినల్ కోఆర్డినేటర్ ఖమ్మం వారి పేరున డిడి ద్వారా ఎస్బిఐ బ్యాంకులో రూ.2000/-టెండర్ ఫారం పొందవచ్చు ను కూరగాయలు రూ.40,000, పండ్లు రూ.25,000/-, కోడిగుడ్లు రూ.40,000/-, స్కిన్లెస్ చికెన్ రూ.40,000/-, క్యాటరింగ్ సేవలు రూ.50,000/-, స్విపింగ్ ,శానిటేషన్ సేవలు 35,000/- డిపాజిట్ చెల్లించి ఈనెల 21వ తేదీ నుండి 25 వ తేదీ వరకు టెండర్ ఫారములు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యాలయం పని దినాలలో టెండర్ షెడ్యూల్ ఐటీడీఏలోని ప్రాంతీయ సమన్వయ అధికారి గురుకులం కార్యాలయం భద్రాచలం వారి నుండి పొందవచ్చునని ఎస్సీ ఎస్టీ సరఫరాదారులకు ధరావత్ డిపాజిట్లో 40 శాతం రాయితీకలదని, ఈనెల 25 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు టెండర్ ఫారాలు సమర్పించాలని ఆయన వెల్లడించారు. పాన్ కార్డ్ ,టిన్ కార్డ్ నెంబర్లు, సొంత దుకాణం, బ్యాంక్ ఖాతా కలిగి భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాకు చెందిన వారై ఉండాలని, ఈ నెల 26 వ తేదీ ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్స్ తెరచి ప్రాజెక్ట్ అధికారి భద్రాచలం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, ప్రాజెక్ట్ అధికారి సంతృప్తి చెందని యెడల పర్చేజ్ కమిటీ సమావేశాన్ని వాయిదా వేయటకు లేదా రద్దు చేయుటకు పూర్తి అధికారం కలదని ఇతర వివరములు 918255 2138 నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన తెలియజేశారు.

## ఈనెల 28, 29, 30 తేదీలలో జానపద, పౌరాణిక నాటక ఉత్సవాలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పాల్వంచ పాకాల పాటి కృష్ణయ్య కళాపీఠం ఆధ్వర్యంలో ఈనెల 28,29,30 తేదీలలో జాతీయస్థాయి నాటికలు, జానపద ,పౌరాణిక రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించబడతాయని తలాపీఠం అధ్యక్షులు పాకాల పాటి రోశయ్య చౌదరి తెలిపారు. బుధవారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రోశయ్య చౌదరి మాట్లాడుతూ 2014 తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల నుండి ప్రతి సంవత్సరం తమ సంస్థ ఆధీనంలో కళా సాంస్కృతిక పోటీలు ఉత్సవాలు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా పాల్వంచలకు కేటీపీఎస్ లోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో మూడు రోజులపాటు సాంస్కృతిక పోటీలు నిర్వహించి భద్ర అవార్డులను అందజేస్తామని అన్నారు. మూడు రోజులపాటు జరిగే సాంస్కృతిక ఉత్సవాలను పట్టణ ప్రజలు తిలకించి విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో ప్రముఖ కళాకారుడు కొండం వెంకన్న గౌడ్ , సాధం రామకృష్ణ, శ్రీపాద సత్యనారాయణ ,ఎస్కే కాసిం ,గోవర్ధన్, రామ్మోహన్ రెడ్డి ,ఎస్ కే భాష, బాలస్వామి ,వాసు మల్ల సుందర్ ,కాపర్తి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి అవగాహన కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ చారి**

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు అర్బన్ హెల్త్ సెంటర్ లో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ వార్డు కౌన్సిలర్ పోలోజు సత్యనారాయణ చారి హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి రహిత భారత్ గా మార్చడానికి పిలుపునివ్వడం జరిగిందని దానిలో భాగంగా, హెర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ భవ్య సాహితి ఆధ్వర్యంలో అవగాహనా నిర్వహించడం జరిగిందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వంశపారంపర్యంగా వచ్చే వ్యాధులలో ఒకటని , ఇది ఎర్ర రక్త కణాల నిర్మాణం పై ప్రభావం చూపుతుందని, శరీరం అంతటా ఆక్సిజన్ ప్రభావం చూపుతుందని తెలిపారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాలు, రక్త కణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులోకి మారటం, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తరచుగా వచ్చే అంటూ వ్యాధులు , గర్భధారణ సమయంలో సమస్యలు, అవయవ వైఫల్యం, పెరుగుదల సమస్యలు, సికిల్ సెల్ ఎనీమియా సికిత్స ప్రధానంగా నొప్పుల ఎపిసోడ్లను తగ్గించడం, లక్షణాలను తగ్గించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సిహెచ్ఓ శారద, స్టాఫ్ నర్స్. ఏఎన్ఎం, మెడికల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల గుండెల్లో మహోన్నత వ్యక్తిగా నిలిచిన ప్రజానాయకులు రాహుల్ గాంధీ



**-డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**
**-కొత్వాల ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- భారతదేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మహోన్నత వ్యక్తిగా నిలిచిన ప్రజానాయకులు రాహుల్ గాంధీ అని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కొత్వాల నాయకత్వంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాహుల్ బర్త్డే కేక్ ను కొత్వాల కట్ చేసారు. స్వీట్లు పంచిపెట్టారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో కొత్వాల ఆధ్వర్యంలో



రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నిత్యం జోడో యాత్ర పేరుతొ ప్రజాసమస్యల పరిష్కారం కోసం దేశంలోని అన్ని రాష్ట్రాలు తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దేశదేశాన పెంపొందించిన రాజకీయ దురంధుడు రాహుల్ అని కొనియాడారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని, ఆయన నాయకత్వంలో దేశ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్కంటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, కాల్వ భాస్కర్, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, ఎస్ కే చాంద్ పాషా, దొప్పలపూడి సురేష్, మిరియాల కమలాకర్, చింత నాగరాజు, బత్తుల వెంకటేశ్వరరావు, పాబోలు నాగేశ్వరరావు, నల్లమల్ల సత్యం, యర్రంశెట్టి మధు, పాకలపాటి రోశయ్య చౌదరి, సాదం రామకృష్ణ, వాసుమల్ల సుందర్, శనగా రామచందర్, భూక్యా గిరిప్రసాద్, హెచ్ మధు, అరిగే గోపి, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, గండు భరత్, మస్నా శ్రీను, వజ్జల రాము, మాలోత్ కోటి, ఎస్ కే బాషా, బండి అంబేద్కర్, ఎస్ కే సత్తార్, బాదర్ల జోషి, కిలారు నాగమల్లేశ్వరరావు, సి హెచ్ సూర్య కిరణ్, మల్లికార్జున్, బాబూ నాయక్, కోలేటి రాంబాబు, పుట్టి వెంకటేశ్వర్లు, దారా జాన్, వెంకటరత్నం, ప్రభాకర్, విజయ్, బానోత్ బాలాజీ, ఒలపల్లి రాంబాబు, బట్టల రాంబాబు, కొండూరు లక్ష్మణ్, భట్టు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు పప్పు, నూనె ,పాలు, గుడ్లు , సకాలంలో అందించాలి

**-కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఏఐటీయూసీ జిల్లా నాయకులు**





కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- అంగన్వాడి కేంద్రాలకు పప్పు, నూనె ,పాలు, గుడ్లు , సకాలంలో అందించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు నూతన జిల్లా కలెక్టర్కు సమస్య లతో కూడిన వినతిత్రాన్ని బుదవారం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూనియన్ నాయకుల తో మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తమని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా డి డబ్ల్యు ఓ అధికారిని విజేత ను కలిసి వినతపత్రం అందచేశారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారటి ప్రసాద్, జిల్లా కార్యదర్శులు వేర్పుల మల్లికార్జున్, కంచర్ల జమలయ్య, జి నగేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోనే మణిప్రమీల, కారం వసంత, సరోజినీ, రమాదేవి, రాజ్యలక్ష్మి, శ్రీదేవి, కమల, దేవి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.సి.హెచ్.పి లో సమస్యలు పరిష్కరించాలి

**- ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్న్యూస్)- కొత్తగూడెం ఏరియా ఆర్. సి. హెచ్. పి,లో ఐఎన్టియుసి ఫిట్ కమిటీ మీటింగ్ ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి డి శంకర్ బాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, ఆర్. సి. హెచ్. పిలో ఉన్న సమస్యలను ఫిట్ కమిటీ వారికి వివరంగా తెలియజేశారు. సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని అదే విధంగా అందరినీ కలుపుకొని టీం వర్క్ ద్వారా ముందుకు పోయే విధంగా చూస్తామని, ఇక్కడ ఉన్న సమస్యలను యాజమాన్యంతో ను యూనియన్ అధినాయకత్వంతో మాట్లాడి ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శి డి. శంకర్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బిక్షపతి, కమల్ అహ్మద్, కొమరయ్య,ఆర్గనైజర్స్ ఉమేష్, రాధాకృష్ణ, ఈశ్వర్, శ్రీనివాస్ రెడ్డి,క్రాంతి కుమార్, బెల్లంకొండ,ప్రవీణ్ కుమార్ , ప్రేమ్ కుమార్, నరేష్, శ్రీనివాస్, శ్యామ్ మరియు మిత్రులు శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**-పిడియస్యూ డిమాండ్**




కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)- నీట్ పేపర్ లీకేజీ కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సహకరించిన అధికారులను సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని పిడియస్యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ అన్నారు. పిడిఎస్యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం పిడియస్యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి పాల్పడి దేశవ్యాప్తంగా నీటి పరీక్ష రాసిన 25 లక్షల మంది విద్యార్థుల జీవితాల తో చెలగాటం ఆడిన నీట్ చైర్మన్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు చొరవతో సిబిఐ విచారణ చేపట్టాలని 600కు పైగా మార్కులు వచ్చిన విద్యార్థుల విద్యా నేపథ్యాన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు. నీట్ నిర్వహణలో వివాదాలను నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లుగా నీట్ పరీక్షలను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని డిమాండ్ చేశారు. కోచింగ్ సెంటర్ల పేరుతో, కన్సల్టెన్సీ ల పేరుతో పేపర్ లీకేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేయాలని, నీట్ పరీక్షలు మరలా నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ జిల్లా నాయకులు బానోత్ నరేందర్, మునిగల శివ ప్రశాంత్,తరుణ్, రంగవల్లి, అక్బర్ పాషా,బాలాజీ, మహేష్,అబ్దుల్ గని, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిఎం ఆర్.ధీక్షితులు

**-నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో పని చేయాలని సూచన**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్, ఆర్సి ఛాంబర్ లో కార్పొరేట్ ఏరియాలోని వివిధ డిపార్ట్మెంట్స్లో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జిఎం(సెక్యూరిటీ) జిఎం (పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి (ఎఫ్ఏసి) బి.ఆర్.ధీక్షితులు బుధవారం ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి,ఎండి ఎన్.బలరామ్ఆ దేశాల మేరకు కారుణ్య నియామకములో భాగముగా నలుగురు కి ఆర్.విజయ లక్ష్మి, మహమ్మద్ ముబ్బషీర్, బి.శ్రీనిధి, కే.దివ్య జ్యోతి లకు నియామక పత్రాలు అందచేశామనితెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్లు మాట్లాడుతూ నియామకములో భాగముగా ఉద్యోగం పొందినందుకు సింగరేణి సి,ఎండి ఎన్.బలరామ్, డైరక్టర్(పా) ఎన్వికే.శ్రీనివాస్ లకు ఉత్తర్వులు అందచేసిన జిఎం (పర్సనల్) బి.ఆర్.ధీక్షితులు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రముంలో ఏజిఎం (పర్సనల్) కే. శ్రీనివాస రావు, డివై.పిఎం సుశీల్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ వరప్రసాద్, సీనియర్ అసిస్టంట్ లు శ్యామ్ కిరణ్, స్వప్ననీల్, సింధు శ్రీ పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేట్ కన్వే యన్స్ డ్రైవర్ల సమస్యల ను పరిష్కరించాలి



– సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– ఏఐటియూసి నాయకులు

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి ప్రైవేట్ కన్వేయన్స్ డ్రైవర్ల వేతనాలను జీవో ప్రకారం పూర్తి వేతనాలు చెల్లించాలని, సీఎం పిఎఫ్ పెండింగ్ డబ్బులను డ్రైవర్ల ఖాతాలలోనే జమ చేయాలని,ఎనిమిది గంటల పని విధానం అమలు జరపాలని, అదనపు పని గంటలకు అదనపు వేతనం చెల్లించాలని తదితర సమస్యలపై సింగరేణి యాజమాన్యంతో బుధవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ –ఏఐటియూసి నాయకులు చర్చించారు. ఈ చర్చల్లో జిఎం పర్సనల్ దీక్షితులు, ట్రాన్స్పోర్ట్ జిఎం , పర్సనల్ డిపార్ట్మెంట్ డివైపిఎం బి .తిరుపతి, ట్రాన్స్పోర్ట్ డివైస్ఈ రామ నరసయ్య పాల్గొనగా, ఏఐటీయూసీ తరపున ప్రధాన కార్యదర్శి ఎస్ డి అక్బర్ ఆలీ, అధ్యక్షులు బుర్ర తిరుపతి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు క్రిస్టఫర్ గోదావరిఖని రీజియన్ నాయకులు షేక్ గౌస్ ,మందమర్రి ఏరియా నాయకులు బి రవీందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యం తరపున అధికారులు మాట్లాడుతూ సింగరేణి చైర్మన్, డైరెక్టర్ల స్థాయిలో ఈ సమస్య పరిష్కరించవలసిందని తెలిపారు. దీనిపై యూనియన్ నాయకులు మాట్లాడుతూ తక్షణమే కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సింగరేణి వ్యాపితంగా ప్రైవేటు డ్రైవర్లు ఐక్యంగా సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడి కేంద్రాలకు పప్పు, నూనె ,పాలు, గుడ్లు , సకాలంలో అందించాలి

–కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఏఐటీయూసీ జిల్లా నాయకులు





కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)– అంగన్వాడి కేంద్రాలకు పప్పు, నూనె ,పాలు, గుడ్లు , సకాలంలో అందించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు నూతన జిల్లా కలెక్టర్‌కు సమస్య లతో కూడిన వినతిత్రాన్ని బుధవారం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూనియన్ నాయకుల తో మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తమని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా డి డబ్ల్యు ఓ అధికారిని విజేత ను కలిసి వినతపత్రం అందచేశారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారటి ప్రసాద్, జిల్లా కార్యదర్శులు వేర్పుల మల్లికార్జున్, కంచర్ల జమలయ్య, జి నగేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోనే మణిప్రమీల, కారం వసంత, సరోజినీ, రమాదేవి, రాజ్యలక్ష్మి, శ్రీదేవి, కమల, దేవి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఐటీ, ఈఆర్‌పి విభాగాలని అభినందించిన డైరక్టర్ పా

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ ఉద్యోగుల సమాచారానికి, సేవలకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని విస్తృతంగా వాడుతున్నందుకు గుర్తింపుగా కంప్యూటర్ ఎక్స్ ప్రెస్ అనే సంస్థ వారు జాతీయస్థాయిలో అత్యుత్తమ ఐటీ సేవల కంపెనీగా సింగరేణికి అవార్డు వచ్చిన సంధర్భం లో బుధవారం సింగరేణి డైరక్టర్ పా ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్ సింగరేణి ప్రధాన కార్యాలయము లో ఐటీ , ఈఆర్‌పి విభాగాలని అబినంధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైపూర్ లో జరిగిన జాతీయస్థాయి సమావేశంలో ఎంటర్ప్రైజ్ అప్లికేషన్ కేటగిరీలో ఈ అవార్డు రావటం చాలా సంతోషం అని, ఇలాగే సింగరేణి సంస్థ లో నూతన అప్లికేషన్స్ ను వినియోగిస్తూ సింగరేణి సంస్థను పేపర్ లెస్ కంపెనీగా రూపుదిద్దాలని, అన్ని సర్క్యులర్లను ఆన్లైన్ లో పొందుపరచి పని విధానాన్ని సులభతరం చేసి మరిన్ని అవార్డులను కైవసం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, ప్రాజెక్టు మేనేజర్ (ఈఆర్‌పి) హర ప్రసాద్, ఎస్ఓ టు జిఎం(పా) ఎస్.వర ప్రసాద్, డిజిఎం(ఐటి) హరి శంకర్, మేనేజర్(ఐటి) ఈ.వేణు గోపాల రావు , డివై.పిఎం కే.ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిఎం ఆర్.ధీక్షితులు

–నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో పని చేయాలని సూచన

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్, ఆర్‌సి ఛాంబర్ లో కార్పొరేట్ ఏరియాలోని వివిధ డిపార్ట్మెంట్స్‌లో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జిఎం(సెక్యూరిటీ) జిఎం (పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి (ఎఫ్ఏసి) బి.ఆర్.ధీక్షితులు బుధవారం ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి,ఎండి ఎన్.బలరామ్ఆ దేశాల మేరకు కారుణ్య నియామకములో భాగముగా నలుగురు కి ఆర్.విజయ లక్ష్మి, మహమ్మద్ ముబ్బషీర్, బి.శ్రీనిధి, కే.దివ్య జ్యోతి లకు నియామక పత్రాలు అందచేశామనితెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్లు మాట్లాడుతూ నియామకములో భాగముగా ఉద్యోగం పొందినందుకు సింగరేణి సి,ఎండి ఎన్.బలరామ్, డైరక్టర్(పా) ఎన్‌వికే.శ్రీనివాస్ లకు ఉత్తర్వులు అందచేసిన జిఎం (పర్సనల్) బి.ఆర్.ధీక్షితులు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రముంలో ఏజిఎం (పర్సనల్) కే. శ్రీనివాస రావు, డివై.పిఎం సుశీల్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ వరప్రసాద్, సీనియర్ ఆసిస్టంట్ లు శ్యామ్ కిరణ్, స్వప్ననీల్, సింధు శ్రీ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏరియా జిఎం

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి పటేల్ని వారి కలెక్టరేట్ కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెం రాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం తో సన్మానించారు. ఈ సందర్భమగా కొత్తగూడెం ఏరియా జిఎం కొత్తగూడెం ఏరియాలోని బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్, ఎన్విరాన్మెంట్ , సేఫ్టీ గురించి వివరించి నూతన వి.కే.ఓసి ఉపరితల గని ప్రారంభం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి శ్రీ రమేష్, మధుకర్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తౌర్య నాయక్ పాల్గొన్నారు.

